కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 19: జిల్లాలో ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో మొత్తం 132 మంది విద్యార్థులకు 111 మంది హాజరయ్యారు. అలాగే, ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 27 మంది విద్యార్థులకు 19 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పదో తరగతి పరీక్షకు ఒక కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు ఐదుగురు, ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో 55 మంది విద్యార్థులకు 45 మంది హాజరయ్యారు. ఈ క్రమంలో పరీక్షా కేంద్రాలను అధికారులు తనిఖీ చేసినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చల్వాజీ నాగేశ్వర్ రావు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★Malyala Raju W/o Malyala Bheemaiah, R/o. H.No. 1-5-9, Aravindnagar, Jagtial Town & District. my Name was changed MALYALA VENKAT RAJU (New Nam)
NTK-0000

★I,MOHAMMED ANWER S/o. MOHAMMED YAQUB ALI, R/o. 10-2-579/3, Vidyanagar, Karimnagar,TS. changed my name as MOHAMMED ANWAR S/o. MOHAMMED YAQUB ALI
NT-320758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

జాతీయ యోగాలో పతకాల పంట పండించాలి

- రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్
- ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న కరీంనగర్
- ద్వితీయ, తృతీయ స్థానాల్లో రంగారెడ్డి, మహబూబ్‌నగర్
- ముగిసిన రాష్ట్రస్థాయి యోగా చాంపియన్‌షిప్ పోటీలు

కొత్తపల్లి, అక్టోబర్ 19 : మన రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న యోగా క్రీడాకారులు అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరిగే జాతీయ స్థాయి యోగా చాంపియన్‌షిప్ పోటీల్లో పతకాల పంట పండించాలని, రాష్ట్ర కీర్తి పతాకాన్ని నలుదిశలా చాటాలని రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ సూచించారు. కరీంనగర్ జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థలు, రైస్ మిల్లర్స్ సంఘం సౌజన్యంతో రెండు రోజుల పాటు కరీంనగర్ పద్మనగర్‌లోని మానేర్ సెంట్రల్ స్కూల్ ఆవరణలో జరుగుతున్న 10వ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలు గురువారంతో ముగిశాయి. సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో జాతీయస్థాయి యోగా పోటీలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని, నిర్వహణ బాధ్యతలను కరీంనగర్‌కు వచ్చే విధంగా చూడాలని రాష్ట్ర సంఘాన్ని కోరారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. ఎందరో యోగా క్రీడాకారులు స్పోర్ట్స్ సర్టిఫికెట్‌లతో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లా వరుసగా చాంపియన్‌షిప్‌లను కైవసం చేసుకోవడం సంతోషకరమన్నారు. ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ప్యాట్రన్, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర యోగా పోటీలు ప్రశాంతమైన వాతావరణంలో దిగ్విజయంగా జరిగాయన్నారు. ఎలాంటి ఆటుపోట్లు లేకుండా నిర్వహించిన యోగా సంఘం బాధ్యులను, రెఫరీలను ఈ సందర్భంగా ఆయన అభినంధించారు. యోగా సంఘం రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు జే మనోహర్‌కుమార్, నాగిరెడ్డి సిద్దారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి, మూడు స్థానాలు సాధించిన క్రీడాకారులను నవంబర్ 23 నుంచి 26 వరకు అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయస్థాయి యోగా క్రీడాకారులకు కొదువలేదన్నారు. అనంతరం విజేత జట్లకు ట్రోఫీలు, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, రాష్ట్ర యోగా సంఘం బాధ్యులు కమలాకర్, బాలరాజు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

ద్వితీయ స్థానంలో నిలిచిన రంగారెడ్డి జిల్లా క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న రవీందర్‌సింగ్

ఓవరాల్ చాంపియన్ కరీంనగర్

పదో రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్‌ను కరీంనగర్ జిల్లా జట్టు కైవసం చేసుకొంది. ఎనిమిదేళ్ల వయస్సు విభాగం నుంచి 45 ఏళ్ల వయస్సు విభాగాల్లో బాలబాలికలు, పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలను నిర్వహించగా, అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి చాంపియన్‌గా నిలిచింది. మొత్తం 34 పాయింట్లు సాధించి 9వ సారి చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొని రికార్డ్ సృష్టించింది. రంగారెడ్డి జిల్లా జట్టు క్రీడాకారులు 22 పాయింట్లు సాధించి ద్వితీయ చాంపియన్‌షిప్‌ను, మహబూబ్‌నగర్ జిల్లా జట్టు క్రీడాకారులు 16 పాయింట్లు సాధించి తృతీయ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు.

పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- మండలి విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, గౌడ, ముదిరాజ్ కులస్తులు

వీణవంక, అక్టోబర్ 19: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మండలి విప్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో గురువారం మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు ఐదుగురు, నర్సింహులపల్లికి చెందిన 10 మంది ముదిరాజ్ కులస్తులు, కోర్కల్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు 10 మంది, దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన 20 మంది , లస్మక్కపల్లిలో బీజేవైఎం మండల కార్యదర్శి ఓంప్రకాశ్‌తో పాటు ఐదుగురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పాడి కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు నీల కుమారస్వామి, మర్రి వరలక్ష్మీస్వామి, దాసారపు సుజాత-లక్ష్మణ్, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సంది సమ్మిరెడ్డి, శశికుమార్, కొండల్‌రెడ్డి, గోపాల్‌రావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్లపై బల్దియా ప్రత్యేక దృష్టి

- ప్రజలు ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు
- నగరంతో పాటు నిమజ్జన కేంద్రాల వద్ద లైటింగ్, మంచినీటి సదుపాయం

కరీంనగర్ బల్దియా కార్యాలయం

కార్పొరేషన్, అక్టోబర్ 19: నగరంలో సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలోని 60 డివిజన్లలో బతుకమ్మ ఆడే ప్రాంతాలతో పాటు నిమజ్జన కేంద్రాల వద్ద చెపట్టే ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పండుగ కోసం నగరపాలక సంస్థ సుమారు రూ. 2.50 కోట్ల మేరకు వ్యయం చేస్తున్నది. సద్దుల బతుకమ్మ పండుగకు ఎక్కడా మహిళలకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నారు. నగరంలో సద్దుల బతుకమ్మ ఆడే అన్ని ప్రాంతాల్లో, నిమజ్జన కేంద్రాలకు వెళ్లే రహదారుల్లోనూ పెద్ద ఎత్తున లైటింగ్‌తో ఇతర సదుపాయాల కల్పనపై దృష్టి పెడుతున్నారు. నగరంలో 16 నిమజ్జన కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో చదును చేయడంతో పాటు లైటింగ్, మంచినీటి సదుపాయం కల్పించనున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ నీరు ఎక్కువగా ఉండడంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా ఉండేందుకు వీలుగా ముందస్తుగా అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నారు.

భారీగా ఏర్పాట్లు

నగరంలో బతుకమ్మల నిమజ్జనం కోసం మానేరు వాగు వెంట, కిసాన్‌నగర్‌లోని గార్లకుంట, మార్క్‌ఫెడ్, చింతకుంట, వేదభవనం మానేరు బ్రిడ్జి, ఎల్ఎండీ డ్యాం కట్ట వెంట వాటర్ ట్యాంక్ సమీపంలో, గౌతమినగర్‌లోని పీజీ కాలేజీ సమీపంలో, రాంచంద్రపూర్ సమీపంలో, శ్రీనగర్‌కాలనీ, సప్తగిరికాలనీ, మార్కండేయనగర్, మానకొండూర్, కొత్తపల్లి, రేకుర్తి చెరువుల వద్ద, వల్లంపహాడ్ బ్రిడ్జి, తీగలగుట్టపల్లి కెనాల్ వద్ద అన్ని సదుపాయాలు కల్పించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో లైటింగ్, ఇతర సదుపాయాలు కల్పించాలన్న విషయంలో సమాలోచనలు చేస్తున్నారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఆ మేరకు సదుపాయాలను కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా బారీ కేడ్లు ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతామని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లలో అత్యధికంగా లైటింగ్ కోసమే వ్యయం చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. డ్యాం, ఇతర ప్రాంతాల్లో నీటి నిల్వలు అధికంగా ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉండేందుకు అన్ని నిమజ్జన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో లైటింగ్ సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెడుతున్నారు. అలాగే, ఆయా కాలనీల నుంచి డ్యాం వైపు వెళ్లే రహదారుల్లోనూ ప్రస్తుతం ఉన్న వీధి దీపాలకు తోడు ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

అన్నదానం చేయడం అభినందనీయం

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- దుర్గాదేవీ మండపాల్లో అమ్మవారికి పూజలు

కార్పొరేషన్/కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 19: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేయడం అభినందనీయమని మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. కశ్మీర్‌గడ్డ మైసమ్మ చెట్టు వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారికి గురువారం ఆయన కార్పొరేటర్ శ్రీదేవి-చంద్రమౌళి దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టగా వడ్డన చేశారు. 15వ డివిజన్‌లో కొలువుదీరిన దుర్గామాతను దర్శించుకున్నారు. హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వడ్డన చేశారు. 34వ డివిజన్ (గోదాంగడ్డ)లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరై వడ్డన చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, నగర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఉయ్యాల శ్రీనివాస్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.